



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
19వ వసంతంలోకి ...

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 05 మార్చి 2026 పేజీలు 10




# సమస్య పరిష్కారం కాకపోగా కొత్త సమస్యను తెచ్చిపెట్టిన జిహెచ్ఎంసి అధికారులు

**గండిపేట్ మేజర్ న్యూస్ (మార్చ్ 04)** రాజేంద్రనగర్ సర్కిల్ జిహెచ్ఎంసి అధికారుల పనితీరు ఎలా ఉందంటే! కొండనాలుకకి మందు పెడితే ఉన్న నాలుక ఊడిపోయినట్టుగా ఉంది. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ గా ఉన్న సమయంలో కార్పొరేషన్ 16వ డివిజన్ పరిధిలోని లక్ష్మీ నరసింహ స్వామి కాలనీలో వర్షాకాలంలో వర్షం నీటి వరద వెళ్లలేక ప్రతినిత్యం డ్రైనేజీ పొంగి పొర్లుతుందని లక్ష్మీ నరసింహ కాలనీవాసులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వర్షం నీటి కారణంగా లక్ష్మీ నరసింహ స్వామి కాలనీలో డ్రైనేజీ పొంగిపొర్లుతున్నాయని గుర్తించారు. ఈ ప్రాంతంలో కొత్తగా డ్రైనేజీ పైప్లైన్ వెయ్యాలని టెండర్లను వేసి పనులను చేపట్టారు. అంతవరకు బాగానే ఉన్నా. డ్రైనేజీ పైప్ లైన్లను వేసిన అధికారులు పూర్తిస్థాయిలో వేయకుండా మధ్యలోనే ముగించేశారని స్థానికులు అధికారులపై మండిపడుతున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ సమస్య ఎక్కడైతే ఉందో దాని పరిష్కరించకుండా తూతూ మంత్రంగా డ్రైనేజీ పైప్లైన్ పనులను ముగించారని అసహనం వ్యక్తం చేశారు. వరద సమస్యను పరిష్కరించడానికి పైప్ లైన్లను కపిలానగర్ వరకు వెయ్యవలసి ఉండగా అధికారులు మధ్యలోనే

మిగతా 3లో

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను

# సమర్ధవంతంగా అమలు చేయాలి

- పాఠశాలలు, రెసిడెన్సియల్ స్కూల్స్ ,వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి
- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి




**వికారాబాద్ జిల్లాప్రతినిధి,మేజర్‌న్యూస్ (మార్చి 04):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను సమర్ధవంతంగా అమలు చేయాలని, పాఠశాలలు, రెసిడెన్సియల్ స్కూల్స్ ,వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న 99 రోజుల కార్యాచరణను సమర్ధవంతంగా, సమన్వయంతో అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్సు హాలు నందు అదనపు కలెక్టర్ రాజేశ్వరి, అదనపు కలెక్టర్ సుదీర్‌లతో కలిసి జిల్లా అధికారులతో సమగ్ర దిశానిర్దేశం నిర్వహించారు. జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్లు తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 6 నుండి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడి పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 11 వరకు ఆరోగ్యం ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు మరియు చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు సురక్షితంగా చేరుకోండి కార్యక్రమం హోం మరియు రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్?సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 25 వరకు సంక్షేమం అంశంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు మరియు ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు స్థితిపై సమీక్షలు నిర్వహించి, లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పిల్లల భద్రత మరియు రక్షణ డ్రగ్స్‌కు నో కార్యక్రమం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాల రూపంలో అమలు చేయబడుతుందని చెప్పారు.మే 4 నుండి మే 9 వరకు రైతులు (వ్యవసాయం( అంశంపై వ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్ శాఖలు సమన్వయంతో రైతులకు సాగు సలహాలు, ఎరువులు?విత్తనాల లభ్యత, సాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మే 11 నుండి మే 16 వరకు విద్య అంశంపై పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, బోధన నాణ్యతపై సమీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు.మే 18 నుండి మే 23 వరకు యువత మరియు క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువజనోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు చేపట్టాలని సూచించారు.మే 25 నుండి మే 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగంపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జూన్ 1 నుండి జూన్ 12 వరకు పర్యావరణం అంశంపై వృక్షారోపణ, ప్లాస్టిక్ నియంత్రణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.ఈ 99 రోజుల కార్యాచరణ గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఐదు దశల్లో అమలు చేయబడుతుందని తెలిపారు. మార్చి 6న ఉమ్మడి జిల్లా స్థాయిలో కార్యాచరణపై గౌరవ మంత్రుల సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని వెల్లడించారు. సంబంధిత శాఖల

మిగతా 3లో

## మున్సిపల్ అభివృద్ధికి సహకారం అందిస్తా

- మున్సిపల్ వైస్ చైర్మెన్ కాసుల రాముగౌడ్



వైకుంఠదామాన్ని పరిశీలిస్తున్న వైస్ చైర్మెన్

**చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి04):** మున్సిపల్ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని మున్సిపల్ వైస్ చైర్మెన్ కాసుల రాముగౌడ్ అన్నారు. బుధవారం 13వ వార్డులో పర్యటించి సమస్యలను గుర్తించారు. 13వ వార్డు కేసారంలో వాడుకలో లేని పాత బోర్లకు మరమ్మత్తులు చేయిస్తానని, వార్డులోని అన్ని కాలనీల్లో వీధి దీపాలు, మురుగు కాల్వల నిర్మాణాలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలిపారు. మున్సిపల్ పరిధిలో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపడుతామని చెప్పారు. కేసారంలోని వైకుంఠదామం(స్మశానవాటిక)లో వాటర్ ట్యాంకర్, నల్లాలు, బండలు వేయిస్తానని తెలిపారు. వార్డు ప్రజలకు ఏ అవసరం ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయన వెంట వార్డు ఆఫీసర్ అమరేందర్‌రెడ్డి, నాయకులు ప్రవీణ్, వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.

## వికారాబాద్ కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




5లో

## ముడుచింతలపల్లిలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

- ముఖ్య అతిథిగా ఎంపీ ఈటల రాజేందర్

8లో



## ఘనంగా హోళీ పండుగ సంబురాలు




**మణికొండ , మేజర్ న్యూస్ (మార్చి 4):** హోళి పర్వదినం పురస్కరించుకొని నెక్నాంపూర్ డివిజన్‌లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సాంప్రదాయములో ప్రతి పండుగ వెనుక ఒక విశిష్టత దాగి ఉంటుందని, పురాణ గాథలతో ముడిపడి దేశవ్యాప్తంగా హిందువుల పండుగ ఈ రాఖిపౌర్ణమి అని అన్నారు. అనంతరం కామ దహనముతో పాటు రంగుల పండుగగా ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమనళిని, రేఖ, అందె లక్ష్మణ్‌రావు, ఉపేందర్‌రెడ్డి, షేక్ ఆరిఫ్, బిందు, దేవి ప్రియ, కుంబగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, జైరామ్, శ్రీధర్, భానుచందర్, మత్తంగి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సవాలతో హోలీ పండుగ





కొందుర్గు, మేజర్‌న్యూస్(మార్చి 04): కొందుర్గు మండలంలో బుధవారం హోలీ పండుగను ఆనంతోత్సవాలతో ఘనంగా నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో సోమవారం, మరి కొన్ని గ్రామాల్లో మంగళవారం రాత్రి కామదహనం చేశారు. బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు చిన్నా, పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. డప్పు చప్పుళ్లతో యువకులు నృత్యాలు చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వసంత పంచమి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. కొన్ని గ్రామాల్లో కోలాటాలు ఆడారు. అన్ని గ్రామాల్లో ఉరేగింపుగా పురవీధుల గుండా తిరుగుతూ రంగులను చల్లుకున్నారు. మండల కేంద్రంలోని అన్ని కాలనీల్లో పురుషులతో పాటు మహిళలు కుడా హోలీలో పాల్గొన్నారు.

## ప్రశాంతి హిల్స్ రోడ్ నం.4లో మురుగు ఉధృతి - ప్రజారోగ్యంపై శానిటేషన్ నిర్లక్ష్యం...



బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 04): ప్రశాంతి హిల్స్ 58వ డివిజన్, హుడా కాలనీ రోడ్ నెంబర్4లో డ్రైనేజ్ పొంగిపొర్లి మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తున్న దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని కాలనీవాసుల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దుస్థితిని కాలనీవాసులను భయాందోళనకు గురి చేస్తున్నాయి. మూతలు సరిగా బిగించకపోవడం, కాలువల్లో చెత్త పేరుకుపోవడం వల్ల మురుగు నీరు రహదారిపై నిలిచి, భరించలేని దుర్వాసన వ్యాపిస్తోందిని పేర్కొన్నారు. నడిచే రహదారే మురుగు కాలువగా మారిందిని పలువురు ఆందోళన చెందుతున్నారు. రోడ్డు మధ్యలో మాన్హోల్ చుట్టూ మురుగు నిలిచిపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడితే పరిస్థితి మరింత దారుణంగా మారుతుందన్న భయం వ్యక్తమవుతోందిని అన్నారు. జిహెచ్ఎంసి లో విలినం అయిన తర్వాత శానిటేషన్ విభాగం వైఫల్యం... ఫిర్యాదులకు స్పందన శూన్యం అన్నారు.డ్రైనేజ్ శుభ్రపరిచే బాధ్యత వహించాల్సిన జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది నిర్లక్ష్యమే ఈ సమస్యకు మూలకారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. పలు మార్లు ఫిర్యాదులు చేసినా శాశ్వత పరిష్కారం దక్కకపోవడం ఆగ్రహానికి దారితీస్తోందిని పేర్కొన్నారు. కాలనీవాసులు బొంత కృష్ణ ఘాటు హెచ్చరిక చేస్తూ...ఈ అంశంపై, జీహెచ్ఎంసి కీ పన్నులు కడుతున్న ప్రజలకు మురుగు జీవితం ఎందుకు... అని సూటిగా ప్రశ్నిస్తున్నారు..?. శానిటేషన్ సిబ్బంది తక్షణమే రంగంలోకి దిగి డ్రైనేజ్ క్లీనింగ్, మాన్హోల్ సీలింగ్ పనులు చేయాలి అన్నారు. లేదంటే ప్రజలతో కలిసి ఉద్యమానికి సిద్ధం, అని హెచ్చరించారు. తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మాన్హోల్‌లను సరిగా సీల్ చేయాలి డ్రైనేజ్ కాలువలను పూర్తిగా శుభ్రం చేయాలిని,దుర్వాసన నివారణకు వెంటనే చర్యలు చేపట్టాలి,శాశ్వత పరిష్కారానికి ఇంజినీరింగ్ విభాగం సమీక్ష చేయాలి ప్రశాంతి హిల్స్ ప్రజలు అధికారుల స్పందన కోసం ఎదురు చూస్తున్నారు.ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే ప్రజారోగ్య సంక్షోభం తప్పదని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## హోలీ ప్రజలందరిలో కొత్త ఉత్సాహాన్ని నింపాలి : ఎంపీడీవో కుసుమ మాధురి

అమనగల్లు మేజర్ న్యూస్ (మార్చ్ 04) హోలీ పండుగ ప్రజలందరిలో కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఎంపీడీవో కుసుమా మాధురి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం లో సిబ్బందితో కలిసి హోలీ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ హోలీ వసంత రుతువు ఆగమనాన్ని శీతాకాలం ముగింపును సూచిస్తుందని, ఇది ముఖ్యమైన పంట పండుగగా పేర్కొంటారని ఆమె చెప్పారు. హోలీ పండుగ జరుపుకోవడం సాంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తుందని ఆమె చెప్పారు. హోలీ అనేది ఒక శక్తివంతమైన పండుగని ఇది చెడుపై మంచి సాధించిన విజయాన్ని చాటుకునే పండుగ హోలీ అని, హోలీ పండుగ ప్రజల మధ్య సోదర భావం, ఐక్యతను పెంపొందిస్తుంది తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కుమార్, సిబ్బంది రమేష్, శ్రీకాంత్, పార్వతమ్మ తదితరులున్నారు.





## సొంత నిధులతో కాలనీలోని రోడ్డుకు మరమ్మతులు

ఆమనగల్లు మేజర్ న్యూస్ (మార్చ్ 04) మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులోని నవచైతన్య కాలనీలో అకాల వర్షాలకు దెబ్బతిన్న రోడ్డు నుఅంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు, కంటెస్టెడ్ కౌన్సిలర్ ఒగ్గు మహేష్ తన సొంత నిధులతో ఆరు ట్రాక్టర్ల మొరం పోయించి రోడ్డును సదును చేయించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ సమస్యలు పరిష్కారానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయించి సమస్యలు పరిష్కరిస్తానని ఆయన తెలిపారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : ఏసీపీ కిషన్




చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 04)ః రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని చేవెళ్ల ఏసీపీ కిషన్ అన్నారు. ఫ్యూచర్‌సిటి కమిషనరేట్ ఆదేశాల మేరకు బుధవారం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో అరైవ్-అలైవ్ కార్యక్రమం చేపట్టి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. కారు నడిపేటప్పుడు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్,మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు సరైన సమయంలో వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని రామన్నగూడ, కేసారం, మండలంలోని చన్‌వెల్లి అరైవ్-అలైవ్ కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల ఆసుపత్రి సూపరిండెంటెంట్ రాజేంద్రప్రసాద్, సీఐ భూపాల్‌శ్రీధర్, డీఐ ఉపేందర్, ఎస్సైలు వనం శిరీష, తేజస్వీని, శిరీష, పోలీస్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఈద్గా పనులకు నిధులు మంజూరు చేయండి

★జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 04): రంజాన్ పండుగ సందర్భంగా పహాడీ షరీఫ్ ఈద్గా వద్ద సిమెంట్ బెడ్ పనిని విస్తరించడానికి నిధులు మంజూరు చేయాలని పహాడీ షరీఫ్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళకు, జల్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి వెంకట్రామ్ కు వినతి పత్రం అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మాజీ కౌన్సిలర్ పందెం కొండల్ యాదవ్, పహాడీ షరీఫ్ మాజీ సర్పంచ్ అబ్దుల్లాబీన్ అవధ్ బుధవారం శంషాబాద్ జోనల్ కమిషనర్ ను, జల్ పల్లి డిప్యూటీ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రంజాన్ పండుగ సందర్భంగా పహాడీ షరీఫ్ ఈద్గాలో ప్రార్థనలు చేయడానికి 5000 మందికి పైగా ముస్లింలు నమాజ్ చేస్తారని, అందుకు సరిపోను మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఇబ్బందులకు గురవు తున్నారని అన్నారు. ప్రజల సౌలభ్యం, భద్రత కొరకు సిమెంట్ బెడ్ పని విస్తరణ ఎంతో ముఖ్యమని, కావున రూ.10 లక్షలు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్సిడీపై అగ్రిడ్రోన్‌లు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి04)ః తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా వ్యవసాయ యంత్రీకరణ పథకం కింద వ్యవసాయ డ్రోన్‌లను సబ్సిడిపై అందజేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి శంకర్‌లాల్ అన్నారు. రంగారెడ్డి జిల్లాకు 15వ్యవసాయ డ్రోన్‌లు 40శాతం సబ్సిడిపై మంజూరయ్యాయని, ఈ డ్రోన్‌లను సబ్సిడిపై ఫార్మర్స్ ప్రొడ్యూషసర్స్ అర్గనైజేషన్(ఎఫ్‌పీవో), వ్యవసాయ సహకార సంఘాలు(పీఏసీఎస్), మహిళా సంఘాలు(ఎస్‌హెచ్‌జీఎస్)లు అగ్రి డ్రోన్‌లు 40శాతం సబ్సిడీపై తీసుకోవచ్చని తెలిపారు. ఈనెల 15వ తేదిలోపు చేవెళ్ల వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# సమస్య పరిష్కారం కాకపోగా కొత్త సమస్యను తెచ్చిపెట్టిన జిహెచ్ఎంసి అధికారులు

పాత డ్రైనేజీ పైప్ లైన్ లో కలపడం వలన పూర్తిగా పరిష్కారం కాలేదని వెల్లడించారు. దీనివలన లక్షల రూపాయల నిధులు వృధా అయినట్టే అని అన్నారు. దీనికి తోడు డ్రైనేజీ పైప్ లైన్లు వేసిన ప్రాంతంలో బండరాలను తీసి రోడ్డుపైనే వేశారని వాటి కారణంగా ప్రతినిత్యం వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల పనితీరు ఎలా ఉందంటే ఉన్న సమస్యను ఎలా పరిష్కరించలేకపోగా కొత్త సమస్యను తెచ్చి పెట్టారని మండిపడుతున్నారు. రోడ్డుపై ఉన్న బండారాలను వెంటనే తొలగించాలని పేర్కొన్నారు ఇప్పటికైనా అధికారులు స్థానికుల అభిప్రాయాలు తీసుకొని లక్ష్మీనరసింహస్వామి కాలనీలో డ్రైనేజీ పైప్ లైన్ లను కపిలానగర్ వరకు వేసి సమస్యను పరిష్కరించాలని సూచించారు.

## రాంపల్లిలో ట్రాఫిక్ సమస్యపై సీఐకి వినతి

- అంబేద్కర్ విగ్రహం వద్ద తరచూ ట్రాఫిక్ జామ్
- సమస్య పరిష్కరించాలని గ్రామస్థుల విజ్ఞప్తి





**కీసర, మేజర్ న్యూస్, మార్చి,4:** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఘట్‌కేసర్ సర్కిల్ నాగారం డివిజన్‌లో ఉన్న రాంపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తరచూ తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడుతున్నందున సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు జవహర్‌నగర్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ శంకర్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. నాగారం నుండి వచ్చే వాహనాలు, అలాగే చెర్లపల్లి, ఘట్‌కేసర్, కీసర, కరీంగూడ ప్రాంతాల నుండి వచ్చే వాహనాలు రాంపల్లి సర్కిల్ వద్ద ఒకేసారి చేరడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోందని గ్రామస్థులు తెలిపారు. దీనివల్ల వాహనదారులు గంటల తరబడి నిలిచిపోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి గురువారం సాయంత్రం రాంపల్లిలో నిర్వహించే కూరగాయల సంత కారణంగా భారీగా వాహనాలు చేరుతుండటంతో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రంగా మారుతోందని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని సీఐ శివ శంకర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో రామారం వినోద్ కుమార్, సంతోష్, కార్తీక్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం..



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మార్చి 04):** అనారోగ్యంతో బాధపడుతున్న బాల్య మిత్రుడు శివని బాబు కుటుంబానికి అండగా ఉంటామని చిన్ననాటి స్నేహితులు కొత్తబలిజ రాజు,మాలె కృష్ణయ్య గౌడ్,గోపాల్ రెడ్డి,ఆనందం, సతీష్ అన్నారు. గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యానికి గురై మెరుగైన చికిత్స నిమిత్తం నగరంలోని మెడికోవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాల్య మిత్రుడు శివని బాబును పరామర్శించారు. వారి కుటుంబానికి తమవంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య మిత్రుడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను

# సమర్థవంతంగా అమలు చేయాలి

మొదటిపేజీ తరువాయి...

అధికారులు పూర్తి వివరాలతో సిద్ధంగా హాజరుకావాలని ఆదేశించారు. మార్చి 6 నుండి 16 వరకు నిర్వహించనున్న పరిశుభ్రత కార్యక్రమాలపై ప్రత్యేక దిశానిర్దేశం చేస్తూ ప్రతి గ్రామం, మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, రహదారుల వెంట పిచ్చి మొక్కల తొలగింపు, చెత్త నిర్మూలన, తడి?పొడి చెత్త వేరు సేకరణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మున్సిపాలిటీలలో 100 శాతం పన్ను వసూళ్ల లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని అన్నారు .మహిళా సంఘాల రుణాల పంపిణీ లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, తక్కువ వసూళ్లు ఉన్న మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల స్థాపన, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, శ్రీనిధి రుణాల 100 శాతం వసూళ్లపై కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిరంతర పర్యవేక్షణలో ఉంచి వసతి గృహాల్లో భోజన నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను ప్రతిరోజూ తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలల పర్యవేక్షణ పూర్తి బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంటుందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు స్థితి, గ్రౌండ్ లెవెల్ పురోగతి, పెండింగ్ కారణాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, చెత్త వాహనాలు, డ్రైనేజీ విస్తరణ వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం అత్యంత ముఖ్యమైన అంశమని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారీ ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి, సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ సుదీర్, రెవెన్యు అదనపు కలెక్టర్ రాజేశ్వరి, ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఆర్ ఓ మంగి లాల్, ఆర్ డి ఓ వాసుచంద్ర, డి ఆర్ డి ఏ శ్రీనివాస్. , వ్యవసాయ శాఖ అధికారిరాజారత్నం, వివిధ శాఖల జిల్లా అధికారులు ,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ భూములపై బహిరంగ చర్చకు సిద్ధం

- అవాస్తవాలు ఆరోపించడం కరెక్ట్ కాదు
- నిరాదరణ ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తా
- సంజీవ స్వామి ఆలయ భూములపై స్పందించిన సిద్ధాంతి పార్థసారథి



విలేకరులతో మాట్లాడుతున్న సిద్ధాంతి పార్థసారథి

**పరిగి. మేజర్ న్యూస్ (మార్చి 04):** దోమ మండలంలోని దొంగ ఎంకేపల్లి గ్రామంలో సంజీవ స్వామి ఆలయం భూములపై తన పైన తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని సంజీవ స్వామి ఆలయ భూలపై బహిరంగ చర్చకు సిద్ధమని సంజీవ స్వామి ఆలయ ధర్మ కర్త, పరిగి మాజీ సర్పంచ్ సిద్ధాంతి పార్థసారథి అన్నారు. బుధవారం పరిగి పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరిగి తాలుకా లో తమకు 1400 ఎకరాల భూమి ఉందని దేవాలయాల భూములు తన పేరుమీద అక్రమంగా మార్చుకున్నట్లు తనపైన తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. దొంగ ఎంకేపల్లి గ్రామంలో ఉన్న సంజీవ స్వామి ఆలయం నిర్మాణానికి తన సొంత ఖర్చులతో గుడి నిర్మిస్తానని దేవాదాయ శాఖకు వంద రూపాయల బాండ్ పేపర్ పై రాసి ఇచ్చి గుడి నిర్మాణానికి ఉత్తర్వులు తెచ్చినట్లు పేర్కొన్నారు. 01-01-2026 తేదీన ఉత్తర్వులు వస్తె సర్పంచుల ఎన్నికల కోడ్, అనంతరం మున్సిపల్ ఎన్నికల కోడ్ ఉండటం వల్ల నిర్మాణ పనులు చేపట్ట లేకపోయామన్నారు. రావుల పల్లి గ్రామంలో సర్వే నంబర్ 36లో కొందరు కబ్జా చేయడానికి యత్నిస్తే తనే స్వయంగా ఫిర్యాదు చేసి కబ్జా కాకుండా కాపాడినట్లు పేర్కొన్నారు. దేవాలయ భూములను కాపాడే వ్యక్తినే తప్ప నా పైన చేస్తున్న ఆరోపణలు అన్ని అవాస్తమే అని అన్నారు. తనపైన తప్పుడు ప్రచారం చేస్తున్న దొంగ ఎంకేపల్లి మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి ఎక్కడికి పిలిచిన అక్కడికి సాక్ష్యాలతో సహా బహిరంగ చర్చ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. సర్పంచ్ గా 5 సంవత్సరాలు ఉండి గుడిని పట్టించుకొని వ్యక్తి ఇప్పుడు గుడి భూములు అంటూ తప్పుడు ఆరోపణలుతో ఇలా చేయడం కరెక్ట్ కాదు అన్నారు. అక్కడ పరిరక్షణ సమితి పేరుతో చేస్తున్న కార్యక్రమం భక్ష సమితి గా మారిందన్నారు. తన 50 ఏళ్ల రాజకీయ జీవితంలో మచ్చ లేని మనిషిగా ఉన్నానని ఇప్పుడు కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తూన్నారు. ఎమ్మెల్యే ఆజ్ఞ మేరకు ఎక్కువ గా మాట్లాడలేక పోతున్నానని సమయం వచ్చినప్పుడు అన్ని ఆధారాలు బయటపెడుతానన్నారు. భగవంతుడి ఆస్తులు ఎవరైతే కొల్లగొడుతారో వాళ్ళే నాశనం అవుతారని పేర్కొన్నారు. నిరాదరణ ఆరోపణలు చేసిన అశోక్ రెడ్డి పై పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి సెక్రటరీ లాల్ కృష్ణ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మెన్ పరశురామ్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ జరుపుల శ్రీనివాస్, నాయకులు కుడుముల వెంకటేష్, గనేమోని శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, చిన్న నర్సింలు, పాలది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యాలాల మండల కేంద్రంలో ఘనంగా హోలీ సంబరాలు

- యాలాల గ్రామ సర్పంచ్ సిహెచ్ శివయ్య





**యాలాల మేజర్ న్యూస్ (మార్చి 4)** మండల కేంద్రంలో హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. యాలాల సర్పంచ్ సిహెచ్ శివయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ శివయ్య మాట్లాడుతూ వసంత ఋతువు ఆగమనంతో ప్రకృతి పచ్చని చిగురులతో కళకళలాడుతుందని, రైతులకు సిరిసంపదలతో పంటలు పండాలని ఆకాంక్షించారు. హోలీ పండుగ అనేది పేద--ధనిక తేడా లేకుండా అందరూ కలిసిమెలిసి ఆనందంగా జరుపుకునే పండుగ అని తెలిపారు. కులమతాలకు అతీతంగా మహిళలు, యువకులు, పెద్దలు ఒకరికొకరు రంగు లు చల్లుకుంటూ సంతోషంగా వేడుకలు జరుపుకున్నారని చెప్పారు. తెలంగాణ సాంప్రదాయాలను మరువకూడదని, భవిష్యత్తులో తెలంగాణ సంస్కృతి--సాంప్రదాయాలకు ప్రతీకలైన పండుగలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగ బాబా జై శ్రీరామ్ గిరి ఉప సర్పంచ్ శోభ రాజిరెడ్డి, తాండూరు ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్, వార్డు సభ్యులు గడ్డం, బసవరాజ్, ఉప్పరగిరి శేఖర్, బోయిన ఉమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యు. బుగ్గప్ప,కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, నాయకులు రాపుల్ నాగయ్య, బుర్నపురి నర్సిములు, మంగలి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందుతో స్నేహ సంబంధాలు మెరుగు : మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి



చేవెళ్ల, మేజర్ న్యూస్ (మార్చి 04) ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్‌లో సయ్యద్ సద్దాం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం వల్ల ప్రజల మధ్య స్నేహ సంబంధాలు మెరుగు పడుతాయన్నారు. పండుగలు కులమతాల అతీతంగా అందరు కలిసి మెలిసి జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ బండారి శైలజాఆగిరెడ్డి, మల్కాపూర్ మాజీ సర్పంచి శేరి శివారెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దెల చింటు, మైనార్టీ నాయకులు సయ్యద్ ఫరూక్, సయ్యద్ విక్రముద్దీన్, జాఫర్, నాయకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ దరఖాస్తులకు మార్చి 10 వరకు పొడగింపు

★ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి: ప్రిన్సిపల్ విష్ణుప్రియ





కందుకూరు, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 04): తెలంగాణ ఆదర్శ పాఠశాల( మోడల్ స్కూల్) ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు మార్చి 10 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపల్ విష్ణుప్రియ బుధవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో 5 వ తరగతి చదువుతున్న విద్యార్థులు మోడల్ స్కూల్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వడం ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని, ఓసీ విద్యార్థులు రూ.200/,బీసీ, ఎస్టీ,ఎస్సీ,ఈడబ్ల్యూఎస్,పీహెచ్‌సీ విద్యార్థులు రూ.125/ రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష ఆంగ్లమాధ్యమంలో 100 మార్కులకు ఉంటుందన్నారు. ఆరో తరగతి చేరే విద్యార్థులకు తెలుగు, గణితం,పరిసరాల విజ్ఞానం,ఆంగ్ల సబ్జెక్టుల నుండి ఒక్కో దానిలో 25 వస్తాయన్నారు. ఏప్రిల్ 9 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, ఏప్రిల్ 19న ప్రవేశపరీక్ష ఉంటుందని ప్రిన్సిపల్ తెలిపారు. ఆంగ్లమాధ్యమంలో నాణ్యమైన విద్యాబోధన అందించే మోడల్ స్కూల్ ప్రవేశానికి మండలంలోని తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు.

# హోలీ సంబరాల్లో నాయకులు



గండిపేట్ మేజర్ న్యూస్ (మార్చ్ 04) హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్న గండిపేట్ మండల వివిధ పార్టీల నాయకులు. హోలీ సందర్భంగా హైదర్ షాకోట్ డివిజన్ లో రంగులు చల్లుకుంటూ సంబరాలు చేసుకున్న నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్. పీరంచెరువు ప్రాంతంలో డీజే పాటలతో ఘనంగా హోలీ పండుగను నిర్వహించుకున్న బండ్లగూడ జాగిర్ బిజెపి అధ్యక్షుడు కొండే మహేష్ యాదవ్.




# మాడ్గులలో సూధిని సుగుణమ్మకు ఘన నివాళి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 04): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి మాతృమూర్తి సూధిని సుగుణమ్మ ఇటీవలే ఛాతిలో నొప్పితో బాదపడుతూ హైద్రాబాద్ కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈమేరకు బుధవారం మాడ్గుల వాసవీ ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, నాగిల్ల మాజీ సర్పంచ్ బొజ్జ నరేందర్‌రెడ్డి, ఆమనగల్లు మాజీ జడ్‌పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డిలు మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, ఏఎమ్‌సి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్‌నేతలు నేనావత్ బాలునాయక్, జఠావత్ లాలునాయక్, కిషన్‌సింగ్ తదితరులతో కలిసి సుగుణమ్మ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అదేవిధంగా సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, మాడ్గుల మాజీ సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్, ఆర్కపల్లి సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ కల్లు రాజవర్ధన్‌రెడ్డి, పలువురు బిఆర్ఎస్ నాయకులతో కలిసి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ మాడ్గులకు చేరుకొని సుగుణమ్మ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అదేవిధంగా బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, ఇర్విన్ మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్, బిఆర్ఎస్ నాయకులు కొప్పుల వెంకటయ్యగౌడ్, పబ్బ యాదయ్యగౌడ్, ఏఎమ్‌సి మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, టిపిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్, మాడ్గుల సర్పంచ్ ముదివెంటి రజితదేవయ్యగౌడ్, ఉపసర్పంచ్ సూధిని శరత్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత మసున విష్ణునేత, అభ్యుధయ భారత్ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డి, నర్సంపల్లి మాజీ సర్పంచ్ నేనావత్ హన్మానాయక్, నాగిల్ల మాజీ ఎంపిటిసి సురమల్ల సత్తయ్య, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, బ్రాహ్మణపల్లి సర్పంచ్ దుగ్గింపూడి మర్రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బొమ్ము నాగయ్య, స్థానిక నాయకులు అండపల్లి అశోక్, ఆర్యవైశ్య సంఘం నాయకులు చందజంగయ్య గుప్త, నరేష్‌గుప్త, వేణుగోపాల్ తదితరులు వివిధ గ్రామాల నాయకులతో కలిసి సుగుణమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అదే విధంగా మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజ్రాతినిధులు సుగుణమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించి ఎస్‌కెఆర్ కుటుంబీకులను పరామర్శించారు.

# రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి

## మాజీ ఛైర్మన్ మధుమోహన్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి 4): రావిరాల నుండి సర్దార్ నగర్ వెళ్లే రోడ్డు పనులు వెంటనే పూర్తి చెయాలని తుక్కుగూడ మాజీ ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్ అన్నారు. బుధవారం జిహెచ్‌ఎంసి శంషాబాద్ జోన్ సంబంధిత అధికారులైన ఎస్‌ఈ కిష్టప్ప డిఈ పద్మా రెడ్డి జిహెచ్‌ఎంసి సిబ్బంది తదితరులతో కలిసి రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మధుమోహన్ మాట్లాడుతూ..జిహెచ్‌ఎంసి శంషాబాద్ జోన్ 66వ వార్డులోని రావిరాల నుండి సర్దార్ నగర్ వెళ్లి ఆర్‌ఎంబి ఈ రోడ్డుకు సంబంధించి గత స్పెషల్ ఆఫీసర్ ద్వారా నిధులు మూడు కోట్ల 50 లక్షల రూపాయలతో ఏడు మీటర్ల రోడ్డు వేయుటకు ప్రతిపాదనలు పంపినారు అడ్మినిస్ట్రేషన్ సాంక్షన్ వచ్చాయి సంబంధిత కాంట్రాక్టర్లకు పనులు అప్పజెప్పారు కానీ ప్రస్తుతం అట్టి పనులు నత్తనడక సాగుతుందని తెలిపారు. ఇక్కడి రోడ్డు ఎక్కువగా మునగడం వల్ల రాకపోకలకు ఇబ్బంది అవుతుందని,అక్కడ ఇంజనీరింగ్ అధికారులతో సలహా తీసుకొని రోడ్డుకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన అంతరాయం కలగకుండా రోడ్డుని వెయాలని అన్నారు. రావిరాల చెరువు కట్ట దగ్గర నిలిచిపోయిన అలుగు చెక్ డాం పనులను వెంటనే పూర్తి చేయాలి అధికారులను కోరారు.

# తొమ్మిదిరేకులలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం



కేశంపేట, మేజర్‌న్యూస్ (మార్చి04): కేశంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామ పరిధిలోని బాల్యతండాలో సర్పంచ్ బీసా కవితా కరుణా కర్‌రెడ్డి లబ్దిదారుతో కలిసి బుధవారం ఇందిరమ్మ ఇంటికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. తండాకు చెందిన ఉడ్యావత్ తులసి, కిషన్ నాయక్‌ల ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది. ఈ సందర్భంగా సర్పంచ్ కవిత మాట్లాడుతూ నిలువ నీడ లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంటి నిర్మాణం పూర్తై సొంతింటిలోకి ప్రవేశించిన లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లతో పాటు సర్పంచ్ కవిత కరుణాకర్‌రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవినాయక్, కాంగ్రెస్ నాయకులు కరుణాకర్‌రెడ్డి, రంగయ్య, లాలమోని చంద్రయ్య, నరసింహ్మారెడ్డి, లచ్చిరామ్‌నాయక్, గుత్తి శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, గోవింద్, హంజ్యానాయక్, సక్రునాయక్, పంతునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీకి సౌండ్ సిస్టమ్ అందజేత



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి04)ః పుట్టినరోజు అంటే ఈరోజుల్లో పార్టీలు, పబ్బులు,దావత్‌లు చేసుకుంటారు. కానీ తన కుమారుడు పుట్టినరోజు సందర్భంగా పేద విద్యార్థులకు ఉపయోగపడాలనే ఆలోచనతో తల్లిదండ్రులు మంచి నిర్ణయం తీసుకున్నారు. చేవెళ్ల గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు అత్తెల్లి మధుసూదన్‌రెడ్డి-సాహితీ దంపతుల కుమారుడు అనిరుద్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను చేవెళ్లలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులతో కలిసి జరుపుకున్నారు. పాఠశాలకు ఉపయోగపడేవిధంగా రూ.20వేలతో సౌండ్ సిస్టమ్‌ను అందజేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ శ్వేతారెడ్డి మాట్లాడుతూ.... పాఠశాలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలకు సౌండ్ సిస్టమ్ ఉపయోగపడుతుందన్నారు. పాఠశాల అవసరాలను గుర్తించి సహకారం అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల అభివృద్ధికి సమాజం నుంచి వస్తున్న మద్దతు ఎంతో ప్రోత్సాహకరమని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు అందజేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనం హోలీ పండుగ : మెట్టు బాల్‌రెడ్డి

▶▶ సంస్కృతి టౌన్‌షిప్‌లో రంగుల సంబరాలు ఘనంగా నిర్వహణ



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 04): ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్‌లో బుధవారం హోలీ సంబరాలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. పోచారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్, శ్రీగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ మెట్టు బాల్‌రెడ్డి పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కాలనీ వాసులు, యువత, చిన్నారులు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో హోలీ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మెట్టు బాల్‌రెడ్డి మాట్లాడుతూ... హోలీ పండుగ సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనమని పేర్కొన్నారు. మన సమాజంలో ఐక్యత, సఖ్యతను పెంపొందించే గొప్ప పండుగ హోలీ అని తెలిపారు. మనసుల్లో ఉన్న భేదాభిప్రాయాలను దూరం చేసి ప్రేమాభిమానాలను పంచుకునే రోజుగా దీన్ని భావించాలి అని పేర్కొన్నారు. యువత సాంప్రదాయాలను కాపాడుతూ పండుగల అసలైన భావాన్ని అర్థం చేసుకోవాలి అని అన్నారు. ఈ వేడుకల్లో స్థానిక నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## 26 టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులకు ధరఖాస్తులు ఆహ్వానం

▶▶ వికారాబాద్ మున్సిపల్ కమీషనర్ విక్రంసింహారెడ్డి



వికారాబాద్ మేజర్‌న్యూస్ (మార్చి 04): వికారాబాద్ జిల్లా చీఫ్ ప్లానింగ్ కార్యాలయం మరియు జిల్లాలోని 20 మండలాలు, 4 పురపాలక సంఘాలలో భారతదేశ జనాభా లెక్కలు, 2027 కార్యక్రమాలు సమర్థవంతమైన అమలు కోసం ఈ నియామకాలు పూర్తిగా పొరుగు సేవల పద్ధతిలో సిబ్బందిని తత్కాలికంగ నియమించుటకు ధరఖాస్తులు స్వీకరించనైనదని వికారాబాద్ మున్సిపల్ కమీషనర్ విక్రంసింహారెడ్డి తెలిపారు. మొత్తం 26 టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు (20 మండలాలకు ఒక్కొక్కటి, 4 పురపాలక సంఘాలకు ఒక్కొక్కటి, చీఫ్ ప్లానింగ్ కార్యాలయానికి 2 టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు మరియు 1 మల్టీ-టాస్కింగ్ స్టాఫ్ పోస్టు భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నియామకాలు 20/02/2026 నుండి 30/06/2027 వరకు గరిష్ఠంగా 17 నెలలపాటు పొరుగు సేవ పద్ధతి ఆధారంగా ఉంటాయని టెక్నికల్ అసిస్టెంట్‌కు నెలకు రూ. 25,000 మరియు మల్టీ-టాస్కింగ్ స్టాఫ్‌కు నెలకు రూ. 18,000 కన్సాలిడేటెడ్ వేతనం చెల్లించబడుతుందన్నారు. టెక్నికల్ అసిస్టెంట్ మరియు మల్టీ-టాస్కింగ్ స్టాఫ్ పోస్టుకు కంప్యూటర్ సైన్స్ / ఎలక్ట్రానిక్స్‌లో డిగ్రీ, నిమిషానికి 25, 30 పదాల టైపింగ్ వేగం, ఎంఎస్ ఆఫీస్‌లో డేటా ఎంట్రీ అనుభవం మరియు డిజిటల్, మొబైల్ అప్లికేషన్లపై పరిజ్ఞానం అవసరం.ఈ నియామకాలు పూర్తిగా పొరుగు సేవల పద్ధతి ప్రాతిపదికన మాత్రమే ఉండి, భవిష్యత్తులో శాశ్వత నియామకంపై ఎటువంటి హక్కు ఉండదని తెలిపారు. ఆశావాహులు దరఖాస్తును (బయో డేటా ను), విద్యార్హత ధ్రువపత్రాలు, మీ యొక్క అనుభవం కలిగిన ధ్రువపత్రాలు, 02 పోటోలు, ఆధార్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రము అన్ని జతకలిపి 02 సెట్ల జిరాక్స్ కాపీలను మెప్మా, వికారాబాద్ మునిసిపాల్ ఆఫీసులో 04/03/2026 నుండి 09/03/2026 సాయంత్రం 5.00 గంటలలోపు ఇవ్వగలరని తెలియజేయడమైనది మరియు మరిన్ని వివరాలకు వికారాబాద్ మునిసిపాలిటీలో గల మెప్మా సెక్షన్లో సంప్రదించగలరు లేదా 9177933822/9398003089 నంబరుకు కాల్ చేయగలరు.

# వికారాబాద్ కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మార్చి 04): విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కేజీబీవీ విద్యార్థులకు సూచించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. వికారాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, వంట గది, బియ్యం, పప్పులు, గుడ్లు కూరగాయలు ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? అని ఆరా తీశారు. ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారని, హాజరు రిజిస్టర్ల ను వెరిఫై చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజు తింటున్న ఆహారంలో విటమిన్లు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్స్ ఏమి ఉన్నాయో ప్రశ్నించారు. రోజూ ఎంత పరిమాణంలో తీసుకోవాలి.. విద్యార్థులు వార్షిక పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని ప్రశ్నించారు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఈ సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను ప్రశ్నలు అడిగి ఆన్సర్స్ తెలుసుకున్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు బాగా చదివి 100% ఉత్తీర్ణ త సాధించాలని విద్యార్థులకు సూచించారు. పదో తరగతి, ఇతర తరగతుల విద్యార్థులు ప్రతి సబ్జెక్ట్ కు సంబంధించి అన్ని పాఠాలు చదవాలి.. రాయాలి అని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లక్ష్యం నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కె జిబివి ప్రిన్సిపాల్ స్వరూప, ఎంఇఓ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి సీట్లు 500కు పెంపు

▶▶ జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్

▶▶ మార్చి 31లోగా దరఖాస్తు చేయాలి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 04): తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం సీట్ల సంఖ్యను 210 నుండి ప్రతి సంవత్సరం 500కు పెంచినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్ ఒక ప్రకటన లో బుధవారం తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన ఎస్సీ కులాలకు చెందిన అర్హులైన విద్యార్థినీ విద్యార్థులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే వారు మార్చి 31, 2026 లోగా తెలంగాణ ఈ పాస్ వెబ్‌సైట్ https://www.tgepass.cgg.gov.inలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పథకానికి సంబంధించిన పూర్తి వివరాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని, అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్ కోరారు.

## వేసవిని దృష్టిలో పెట్టుకొని మూడు నెలల రేషన్ ఒకేసారి... ప్రధాని మోదీ నిర్ణయం అభినందనీయం: కౌకుంట్ల చంద్రారెడ్డి



కీసర,మార్చి 4 (మేజర్ న్యూస్): వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని రేషన్ షాపుల వద్ద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా మూడు నెలల రేషన్‌ను ఒకేసారి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్, బీజేపీ సీనియర్ నాయకుడు కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ,... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేద ప్రజలకు మరింత దగ్గరవ్వాలనే లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. దేశంలోని పేదలు, మధ్యతరగతి ప్రజలకు మేలు చేకూరేలా కేంద్ర ప్రభుత్వం ఎన్నో నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా అన్ని వర్గాల ప్రజలను సమానంగా ఆదుకునే విధంగా మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురావడానికి ప్రధాని కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రేషన్ షాపుల వద్ద వందల సంఖ్యలో ప్రజలు క్యూ లైన్లలో నిలబడాల్సిన పరిస్థితి ఉండటంతో, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మూడు నెలల రేషన్‌ను ఒకేసారి ఇవ్వాలనే నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని కౌకుంట్ల చంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా హోలీ సంబరాలు



కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 4): కొడంగల్ మండల వ్యాప్తంగా హోలీ సంబరాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కొడంగల్ మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో మహిళలు, ప్రధాన రహదారుల వెంట యువత హోలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజలు ఒకరికొకరు రంగులు పూసుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు రంగులు పూసుకొని కేరింతలు కొట్టారు. యువత డ్యాన్స్ చేస్తూ ఉత్సాహంగా గడిపారు.

## టెక్నీషియన్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(మార్చి 04): వికారాబాద్ ఏ.టి.సి. ఐ.టి.ఐ.లో ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మణు ఫాక్చరింగ్ టెక్నీషియన్ కోర్సులు జిల్లా కేంద్రంలోని నూతనంగా ఏర్పడిన అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఏ.టి.సి. )లో పిఎంకేవీవై 4.0 లోఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మణు ఫాక్చరింగ్ టెక్నీషియన్ భాగంగా 18 ఇయర్స్ నిండిన అభ్యర్థుల నుండి కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆర్. నరేంద్ర బాబు మరియు ఎస్ ఏం షారుఫ్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఏ టీ సి తెలిపారు. మూడు నెలల కాలపరిమితి గల ఈ స్వల్పకాలిక శిక్షణ ద్వారా అభ్యర్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం సాధించవచ్చున్నారు. దీనికి పదవతరగతి, ఐ.టి.ఐ, డిప్లొమా, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు అర్హులు. పూర్తి వివరాలకొరకు ప్రభుత్వ ఏ టీ సి వికారాబాద్ కార్యాలయనందు సంప్రదించగలరని ఆసక్తి గలవారు ఈఅవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. కాంటాక్ట్ చేయాల్సిన ఫోన్ నెంబర్ ఏం నరేంద్ర మాస్టర్ ట్రైనర్ ఫోన్ : '919550112364.

# చెరువులో లభ్యమైన విద్యార్థి రాజు మృతదేహం...

▶▶ కుటుంబానికి 7లక్షల యాభైవేల ఎక్స్‌గ్రేషియా... ▶▶ ఇంట్లో ఒక్కరికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు...

▶▶ మహబూబ్‌నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ మదూసూధన్‌నాయక్.... ▶▶ నిర్లక్ష్య విధులపై సిబ్బందిపై చర్యలు...



ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్( మార్చి 04):ఈత కోసం వెళ్లి చెరువులో గ ల్లంతైన విద్యార్ధి రాజు మృతదేహం లభ్యమైంది. 18గంటల పాటు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు చేపట్టిన గాలింపు చర్యల్లో ఎట్టకేలకు రాజు మృతదేహాన్ని వెలికి తీశారు. మండల శివారులోని నాగర్‌కర్నూల్ జిల్లాకి చెందిన మహాత్మ జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న రాజు స్నేహితులతో కలిసి మంగళవారం హాస్టల్ నుండి సిబ్బంది కండ్లు కప్పి రాయికల్ చెరువులో ఈత కోసం వెళ్లి రాజు గల్లంతైన విషయం తెలిసిందే.. అయితే విషయం తెలుసుకున్న ఉన్నతాధికారులు ఘటనాస్తలానికి చేరుకొని గాలింపు చర్యలను పర్యవేక్షించారు.

రాజు కుటుంబానికి 7లక్షల యాభైవేల ఎక్స్‌గ్రేసియా...

విద్యార్థి రాజు కుటుంబానికి ప్రభుత్వం 7లక్షల యాభైవేల రూపాలయ ఎక్స్‌గ్రేసియా, కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం, అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని మహబూబ్‌నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ మదుసూధన్ నాయక్ తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కానీ కొందరు విద్యార్థులు సరదాల పేరుతో కన్నవారికి కడుకోత మిగుల్చుతున్నారని, అల్లారు ముద్దుగా పెంచి ప్రయోజకుడ్ని చేద్దామనుకునే కన్నవారి కలలను ఇలా నీరుగార్చుతున్నారని పలువురు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి... ఎస్‌ఎఫ్ఐ..

విద్యార్థి రాజు అతని స్నేహితులు హాస్టల్ నుంచి వెళ్తుంటే సిబ్బంది ఏం చేస్తున్నారు అని, కన్నవారు మిమల్ని నమ్మి ఇక్కడ చేర్పితే ఇలా నిర్లక్ష్యంగా విధులు నిర్వహింస్తూ ఓ విద్యార్థి మృతికి కారకులు అయ్యారిని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బంధిపై కఠన చర్యలు తీసుకోవాలిని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు చోటుచేసుకోకుండా కఠిన చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





# అడవులను కాపాడుకోవాలి

**డిప్యూటి ఎఫ్ఆర్‌వో రవికుమార్, రవిప్రకాష్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 04): అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మొయినాబాద్,చిల్కూర్ డిప్యూటి ఎఫ్ఆర్‌వో రవికుమార్, రవిప్రకాష్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్‌లో బుధవారం అటవీశాఖ ఆధ్వర్యంలో అడవులను అగ్ని ప్రమాదం నుంచి రక్షించాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... అడవుల్లో అగ్నిప్రమాదాలు జరిగితే పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, ఎన్నో జీవులు చనిపోతాయని తెలిపారు. అడవులను అగ్ని ప్రమాదాల నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అడవిలో అగ్ని ప్రమాదం జరిగితే వృక్ష సంపద నాశనం అవడంతో పాటు పర్యవరణ సమతూల్యత దెబ్బతింటుందన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో హెడ్‌మాస్టర్ లత, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆర్డీవోను కలిసిన ప్రజాప్రతినిధులు, నాయకులు





చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి04): చేవెళ్ల ఆర్డీవోగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పార్థసింహారెడ్డిని బుధవారం చేవెళ్ల మున్సిపల్ కౌన్సిలర్లు దావల్గారి గోపాల్‌రెడ్డి, మద్దెల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, ముడిమ్యాల సొసైటి మాజీ చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, కుమ్మెర ఉపసర్పంచ్ పాండుగౌడ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, వివిధ భూసమస్యలతో కార్యాలయానికి వచ్చే రైతుల ఇబ్బందులను గుర్తించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు.ఆయనను కలిసిన వారిలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ పెంటయ్యగౌడ్,బ్యాగరి రాములు, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, నాయకులు శ్రీనివాస్, ఎర్ర గోపాల్, విజయ్, నరేందర్‌రెడ్డి, రాంప్రసాద్, బురాన్ సురేష్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల మేధాశక్తికి పదును పెట్టాలి

**నారాయణ స్కూల్‌లో లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 04): విద్యార్థులు పుస్తక పరిజ్ఞానం కాకుండా సృజనాత్మకత, విశ్లేషణ సమస్య పరిష్కార, నైపుణ్యాలను పెంపొందించడానికి తమ మేధాశక్తికి పదును పెట్టాలని నారాయణ స్కూల్ ఏజీఎం రవీంద్రబాబు అన్నారు. జిహెచ్ఎంసి జల్ పల్లి సర్కిల్ శ్రీరామ కాలనీలోని నారాయణ స్కూల్ లో బుధవారం లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్కూల్ ఏజీఎం రవీంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు తమ సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యతోపాటు క్రీడలు, సృజనాత్మకత, ఇన్నోవేషన్ వైపు విద్యార్థులు దృష్టి సారించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ డి మహేశ్వరి, కోఆర్డినేటర్ దివ్య, ప్రిన్సిపాల్ రవికుమార్, ఏవో రవిబాబు, వైస్ ప్రిన్సిపల్ స్నేహ, హరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడి ఆచూకీ గుర్తించిన నార్సింగి పోలీసులు



గండిపేట్ మేజర్ న్యూస్ (మార్చ్04) గండిపేట్ గండి మైసమ్మ దేవాలయం వద్ద మంగళవారం సాయంత్రం 6 గంటల సమయంలో తప్పిపోయిన వడ్డే అభిమన్యు 2సం. ఆచూకీ నార్సింగి పోలీసులు చేదించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వడ్డే వెంకటేష్ గండి మైసమ్మ దేవాలయం వద్ద మొక్కులు చెల్లించుకోవడానికి మంగళవారం వచ్చాడు. సాయంత్రం 6 గం. సమయంలో తన రెండేళ్ళ కొడుకుతో కలిసి ముఖం కడుక్కోవడానికి వెళ్లగా ముఖం కడుగుతున్న సమయంలో బాబు కనిపించగా పోయేసరికి. చుట్టుపక్కల వెతికిన చిన్నారి ఆచూకీ దొరకకపోవడంతో తల్లిదండ్రులు నార్సింగి పోలీసుల కు రాత్రి ఫిర్యాదు చేశారు. నార్సింగి కి పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టగా సమీపంలోని పొదల్లో చిన్నారిని వీధి కుక్కలు ఈడ్చుకెళ్ళినట్లు గుర్తించామని వెల్లడించారు. బాలుడు స్వల్ప గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కాంటినెంట్ ఆసుపత్రికి తరలించామన్నారు బాలుడి ఆరోగ్యం ఉన్నాడని వైద్యుల చికిత్స చేపడుతున్నారని వెల్లడించారు. నార్సింగి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన బాలుడి తల్లిదండ్రులు. తమ బాలుడు తప్పిపోయాడని ఫిర్యాదు చేయగానే వెంటనే స్పందించి తన కుమారుడి ప్రాణాలు కాపాడారని వెల్లడించారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



జల్‌పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 04): అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని పహాడీ షరీఫ్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ బి లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, మామిడిపల్లి గ్రామం పరిధిలోని హార్డ్వేర్ పార్క్ లో శివ కిరాణా జనరల్ స్టోర్ వద్ద ఓ వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు పహాడి షరీఫ్ పోలీసులు దాడి చేయగా, ఓ వ్యక్తి అక్రమంగా కస్టమర్లకు విక్రయించేందుకు మద్యం బాటిల్లను నిల్వ ఉంచినట్లు గమనించి, ఆ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా, అతను జల్ పల్లి, శ్రీరామ కాలనీకి చెందిన మేకల శివకుమార్ గా పోలీసులు గుర్తించారు. అతని వద్దనుండి మొత్తం 88 మద్యం బాటిళ్లను (20.54 లీటర్లు), సుమారు రూ.17,465 విలువ గల మద్యాన్ని స్వాధీనం చేసుకొని, వ్యక్తిని అరెస్టు చేసి, ఎక్సైజ్ ఆక్ట్ కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## నేడు చింతకుంటపల్లిలో భూ రీసర్వేపై గ్రామ సభ

కేశంపేట, మేజర్‌న్యూస్ (మార్చి04): కేశంపేట మండలం చింతకుంటపల్లిలో గురువారం భూ రీసర్వేపై గ్రామ సభను నిర్వహించనున్నట్లు తాసీల్దార్ రాజేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సర్వే అండ్ బౌండరీస్ చట్టం, 1923 ప్రకారం సెక్షన్ 6 కింద రాష్ట్ర ప్రభుత్వం రీసర్వే చేయుటకు నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. ఈ విషయమై గ్రామంలో 11 గంటలకు గ్రామసభను ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రామసభకు ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు హాజరు కావాలని తాసీల్దార్ కోరారు.

# తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి తీరు మార్చుకోవాలి

- బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్లపై వివక్ష తగ్గదు
- కాంగ్రెస్ పార్టీలో ఉన్న సర్పంచులకు మాత్రమే ఎమ్మెల్యేవా? మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి





**బషీరాబాద్ మేజర్ న్యూస్ మార్చ్ 04):** బషీరాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ సర్పంచులు మండల పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు సర్పంచ్లు మాట్లాడుతూ తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సర్పంచులపై సవతి తల్లి ప్రేమ చూపించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు అన్ని గ్రామాలకు ఎనర్జిస్ నిధుల కోత ఎందుకు చేస్తున్నారో అని ప్రశ్నించారు. గతంలో పరిపాలించిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి గానీ పట్నం మహేందర్ రెడ్డి, ఎం నారాయణ రావు కావచ్చు ఇతర నాయకులు పరిపాలన చేసిన అందరూ కూడా ప్రతి గ్రామం మీద ఏ సర్పంచ్ మీద ఏ పార్టీ మీద కానీ వివక్ష చూపలేదు. అన్ని గ్రామాలు సమాన అభివృద్ధి లక్ష్యంగా పనిచేశారు. మరి ఈ రోజు టిఆర్ఎస్ పార్టీలో ఉన్న సర్పంచులపై వివక్ష తగదు అన్ని గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే తాండూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది అని విమర్శించారు. ముందు మీరు ఇచ్చినటువంటి ఆరు గారంటీలో మీద ఆరాటపడండి ప్రజలకు రైతుబంధు నిధులు విడుదల చేయండి డిఎంఎఫ్ నిధులు ఇచ్చి అన్ని గ్రామాలు అభివృద్ధి చేసే విధంగా చూడండి వచ్చేనిధులకు గ్రామాలకు కూతబెట్టి నిధులు దారి మళ్లించి గ్రామాలు అభివృద్ధిని అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దీనికి ప్రజలు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మనోహర్ రెడ్డి, తగ్గిన గుణపాఠం చెబుతారు తస్మా జాగ్రత్త ఇలానే కొనసాగితే గ్రామాల్లో తిరగనివ్వం అడుగడుగున ప్రశ్నిస్తాం ప్రజలకు అభివృద్ధిపై చైతన్య పరుస్తాం. ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలు మావే తాడోపేడో తేల్చుకుందాం అభివృద్ధి చేసుకుందాం. అని అన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని 20 గ్రామాలకు మాత్రమే నిధులు కేటాయించి 19 గ్రామాలపై వచ్చే నిధులను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం ఆలోచన చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రవీందర్ సింగ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఉప సర్పంచ్ అబ్దుల్ రజాక్, మాజీ ఎంపిటిసి నాగేంద్రయ్య, సర్పంచులు పాండురంగారెడ్డి, రామ్ శెట్టి, నగేష్, నరేందర్ రెడ్డి, వీరయ్య, శ్రీనివాస్, గిరిజ, కృష్ణ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల ఆరోగ్య కార్యక్రమం

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. స్వర్ణకుమారి



**వికారాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 04):** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో నాలుగు దశలలో 99 రోజుల ఆరోగ్య కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణకుమారి పత్రికా ప్రకటనలో తెలిపారు. మార్చి 6వ తేదీ నుండి 99 రోజులపాటు మాతృ మరియు శిశు ఆరోగ్య సేవల కొరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి గైనకాలజిస్టుల ద్వారా ఎనీమియా స్క్రీనింగ్, అధిక ప్రమాదకర లక్షణాలు గల గర్భిణీల గుర్తింపు, సర్వేకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, చిన్నపిల్లలకు పూర్తి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం అమలు, విటమిన్ ఏ ద్రావణం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.యువతలో పరీక్షల ఒత్తిడి నిర్వహణకు కౌన్సిలింగ్ నిర్వహించడం, మధుమేహం, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధుల నిర్ధారణ పరీక్షలు మరియు చికిత్సలు అందించడం, వృద్ధుల ఆరోగ్య పరిరక్షణ కోసం జెరియాట్రిక్ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు ఆర్ బి ఎస్ కే టీముల ద్వారా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు మరియు ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి విస్తృతంగా గ్రామాలలో పట్టణాలలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అందరు స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు 30 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వాసుపత్రులను ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ ప్రకారం నిర్వహించేలా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.

# సేవ్ ఆర్యన్స్" కోసం విజ్ఞాన భారతి కళాశాల (VBIT)లో క్రౌడ్ ఫండింగ్

- చిన్నారి ప్రాణం కోసం ముందుకొచ్చిన ఏనుగు సుదర్శన్ రెడ్డి
- మన చిన్న సహాయం ఒక చిన్నారి జీవితానికి పునర్జన్మ
- ఒక రూపాయి చిన్నది కాదు... అది ఒక ప్రాణానికి శ్వాస కావచ్చు
- ప్రాణం కోసం పోరాడుతున్న చిన్నారి అతని ఆశగా నిలిచిన VBIT యువత






**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 04):** ఎస్ఎంఎ టైప్- 2 అనే అరుదైన వ్యాధితో ప్రాణాల కోసం పోరాడుతున్న చిన్నారి ఆర్యన్స్‌కు అండగా ఔషపూర్ లోని విజ్ఞాన భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎదీ×ు) లో ప్రత్యేకంగా "సేవ్ ఆర్యన్స్" క్రౌడ్ ఫండింగ్ కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ వంతు సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి స్వయంగా హాజరై చిన్నారి ఆర్యన్స్ పరిస్థితిని వివరించారు. "ఒక చిన్నారి ప్రాణం కోసం రాజకీయాలకంటే మానవత్వం ముందుండాలి" అంటూ భావోద్వేగంగా ప్రసంగించారు.తన వంతు సహాయం ప్రకటించడంతో పాటు, సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఎదీ×ు విద్యార్థులు సైతం స్పందించి, "మన చిన్న సహాయం... ఒక చిన్నారి జీవితానికి పునర్జన్మ" అనే నినాదంతో విరాళాలు అందించారు. యువతలో సేవా స్ఫూర్తిని పెంపొందించిన ఈ కార్యక్రమం ఘట్‌కేసర్ ప్రాంతంలో హృదయాలను కదిలించింది. చిన్నారి ఆర్యన్స్ పూర్తిగా కోలుకోవడానికి అవసరమైన ఇంజెక్షన్ ఖర్చు రూ.1.5 కోట్లు కావడంతో, దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని సుదర్శన్ రెడ్డి గారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అంత్య క్రియలకు ఆర్థిక సాయం



**దోమ, మేజర్ న్యూస్(మార్చి 04):** దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రామానికి చెందిన కమ్మరి శ్రీనివాస్ చారీ తండ్రి కమ్మరి రామయ్య మంగళ వారం రాత్రి మరణించినారు.ఈ వార్త తెలుసుకున్న శ్రీనివాస్ చారీతో పాటు 10వ తరగతి(దాదాపూర్ స్కూల్).. లో చదువుకున్న తోటి క్లాస్ మేట్స్ అందరూ కలిసి అంత్య క్రియలకు 9000/-రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్య క్రమంలో దాదాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి .శేఖర్, తోటి విద్యార్థులు కె.చెన్నయ్య,నర్సిములు గౌడ్,ఎండీ హాసన్,బి.నరేష్ తో పాటు క్లాస్ మేట్స్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న దివిటి నరేష్‌కు ఆర్థిక సాయం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



**దోమ,మేజర్‌న్యూస్ (మార్చి 04):** దోమ మండల పరిధిలో ని బొంపల్లి గ్రామంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న దివిటి నరేష్ కు18,000. రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన బి ఆర్ ఎస్ నాయకులు గ్రామ సర్పంచ్ విజయపవన్ యాదవ్,ఉప సర్పంచ్ మోసిన్ పాషా, మాజీ ఎంపిటిసి ఆర్. రాములు, వార్డు సభ్యులు డి. ప్రవీణ్ యాదవ్, డి.నర్సింలు, గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు డి. శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఆర్ శ్రీను,పార్టీ పెద్దలు ఎండి గౌసేదీన్, కె. రమేష్,ఎం. లక్ష్మణ్,గూడెం ఖలీల్, ఎన్. వెంకటయ్య,ఎన్ రాములు,ఎన్ మల్లయ్య,ఎన్. గోవిందు, ఎం. శ్రీను, ఏ. జంగయ్య, కే .నర్సింలు,ఆర్. జంగయ్య, బి ఆర్ ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ డ్రైనేజ్ పనులను బాగు చేసిన బొంపల్లి గ్రామ సర్పంచ్ విజయ పవన్ యాదవ్



**దోమ, మేజర్ న్యూస్ (మార్చి 04):** దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో గల్లీలో అపరిశుభ్రంగా ఉన్న అండర్ డ్రైనేజ్ పనులను బొంపల్లి గ్రామ సర్పంచ్ విజయ పవన్ యాదవ్ గ్రామ వార్డు నెంబర్ శ్రీలత రాజేష్ దగ్గర ఉండి పరిశుభ్రం చేయించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గ్రామ సర్పంచ్ విజయపవన్ యాదవ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ దవాఖానాల్లో రిజిస్టర్‌ల నిర్వాహణలో నిర్లక్ష్యంపై ఆగ్రహం

- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
- మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్, కమిషనర్ బలరాంనాయక్



**కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 4):** బస్తీ దవాఖానాల్లో రిజిస్టర్‌ల నిర్వాహణలో నిర్లక్ష్యంపై కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్, కమిషనర్ బలరాంనాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 11, 1వ వార్డుల్లో బస్తీ దవాఖానాలను తనిఖీ చేశారు. రికార్డులు సక్రమంగా మెయింటైన్ చేయకుండా నిర్లక్ష్యం వహించడం సరైంది కాదన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులపై జిల్లా డీఎంహెచ్‌వో, డిప్యూటీ డీఎంహెచ్‌వోలకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రికార్డుల నిర్వాహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, జవాబుదారితనం లేని సిబ్బందిని ఉపేక్షించేది లేదన్నారు.



# మోకిల తాండ గ్రామ సర్పంచ్‌గా వర్త్య శాంతమ్మ తిరిగి బాధ్యతల స్వీకరణ...

## సర్పంచ్‌గా బాధ్యతలు అప్పగించాలంటూ అధికారులకు కోర్టు ఉత్తర్వులు...

శంకర్పల్లి మేజర్ న్యూస్ ( మార్చి 4 ) న్యాయస్థానాల వల్ల తమకు నిజమైన న్యాయం జరిగిందని మోకిలా తండా గ్రామ సర్పంచ్ వర్త్య శాంతమ్మ అన్నారు. గత కొన్ని రోజుల క్రితం మోకిలా తాండ సర్పంచ్ పై వచ్చిన ఆరోపణల విషయంలో జిల్లా కలెక్టర్ వర్త్య శాంతమ్మను ఆరు నెలలు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయంపై వారు తిరిగి తమను పదవిలో కొనసాగించాలంటూ, కొందరు వ్యక్తులు తమపై కావాలనే ఆరోపణలు చేసి తమను ఇబ్బందులకు గురి చేశారని హైకోర్టుకు వెళ్లారు. విచారణ జరిపిన కోర్టు తిరిగి వర్త్య శాంతమ్మను మోకిలా తండా సర్పంచ్‌గా కొన సాగించాలని అధికారులకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా కలెక్టర్, మండల అధికారులు తిరిగి వర్త్య శాంతమ్మకు సర్పంచ్‌గా బాధ్యతలను అందించారు. బుధవారం రోజు ఆమె గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గా తిరిగి బాధ్యతలు స్వీకరించారు. తమకు మద్దతు ఇచ్చిన వార్డు సభ్యులకు మరియు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.



# ముడుచింతలపల్లిలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

★ ముఖ్య అతిథిగా ఎంపీ ఈటల రాజేందర్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 04)ః మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని మేడ్చల్ నియోజకవర్గం ముడుచింతలపల్లి మున్సిపల్ కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,...అమ్మవారి చల్లని చూపు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ సమాజ ఐక్యత కోసం ముదిరాజ్ సోదరులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన ముదిరాజ్ సంఘం సభ్యులకు, గ్రామ పెద్దలకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారి అనుగ్రహం ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జామ్ రవి, ముడుచింతలపల్లి కౌన్సిలర్ నీరజ్ గౌడ్, నాగిశెట్టిపల్లి కౌన్సిలర్ నవీన్ నాయక్, లక్ష్మాపూర్ కౌన్సిలర్ చినలచ్చి సరిత శ్రీనివాస్ గౌడ్, చంద్రశేఖర్ యాదవ్, మండల అధ్యక్షుడు తప్పెట్ల నరేందర్ గౌడ్, జనరల్ సెక్రటరీ మరియు కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి, జనరల్ సెక్రటరీ శ్రీశైలం, ఉపాధ్యక్షురాలు సింగం విజయలక్ష్మి, రమ్య, వంగ రవీందర్ రెడ్డి, సుధాకర్ నాయక్, వీరేష్ నాయక్, రాయ్ శ్రీకాంత్ రెడ్డి, అరుణ్, నరేష్ పటేల్, గూగుల్ లోతు వెంకటేష్ నాయక్, మచ్చేందర్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ వేడుకలు





కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 04): కందుకూరు మండలంలోని పలు గ్రామాలలో బుధవారం హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకుని స్నేహితులు ఒకరి నొకరు రంగులు చల్లుకుని ఆనందంలో మునిగి తేలారు. చిన్నారులు సైతం గుంపులుగా ఒక చోట చేరి కేరితంలు కొడుతూ.. రంగులు చల్లుకున్నారు.

★కొత్తూరులో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండే రంగులు చల్లుకుని వేడుకలను నిర్వహించుకుని హోలీ శుభాకాంక్షలు తెలిపారు. హోలీ వేడుకల్లో సర్పంచ్ మండల కృష్ణ, మాజీ సర్పంచ్ పల్లె కృష్ణగౌడ్ ఉపసర్పంచ్ రవికుమార్ గౌడ్, డీలర్ టి.దశరథ గౌడ్, వార్డు సభ్యులు బొక్క శేఖర్‌రెడ్డి, నాయకులు ఆనేగౌని యాదగిరి గౌడ్,ఏ.కృష్ణ, మీగడ సుదర్శన్, పగడిపాల యాదగిరి, పెరుమల్ల శేఖర్, దయ్యాల శ్రీనివాస్, అంబటి భాస్కర్, వినోద్‌కుమార్, జ్ఞానేశ్వర్,బి.నవీన్ కుమార్, ఎం.నర్సింహ, ఎం.శ్రీకాంత్, మహేష్,కుమార్,మహేందర్, యువకులు తదితరులు ఉన్నారు.

★కందుకూరు మండల కేంద్రంలో హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. నవతరం యూత్ ఆధ్వర్యంలో రంగులు చల్లుకుని హోలీ శుభాకాంక్షలు తెలిపారు. డప్పుచప్పుళ్లతో ఆనందోత్సవాల మధ్య యువకులు కేరింతలు కొడుతూ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నవతరం యూత్ అధ్యక్షుడు తాళ్ల అఖిల్ కుమార్, యూత్ మాజీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, శివ, రాజు, సభ్యులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు కౌన్సిలర్ దిలీప్‌కుమార్ దుస్తుల పంపిణీ..



ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్,(మార్చి 04): షాద్‌నగర్ మున్సిపలిటీ పారిశుధ్య కార్మికులకు 12వ వార్డు కౌన్సిలర్ కల్యాణ్‌కార్ దిలీప్‌కుమార్ దుస్తులను పంపిణీ చేశారు. బుధవారం హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని పలువురు పారిశుధ్య కార్మికులకు దిలీప్ సొంత ఖర్చులతో దుస్తులను అందజేశారు. పట్టణాన్ని నిత్యం పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుతున్న వారికి కోసం చిరు సహాయం చేయాలనే ఉధే శ్యంతో దుస్తులను పంపిణీ చేసినట్లు తెలిపారు. వార్డు ప్రజల ఆరోగ్య పరిరక్షణ, వార్డు అభివృద్ధికి తాను కృషి చేస్తానని, ఐదేండ్ల పదవీ కాలంలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే లక్ష్యంగా పని చేస్తానని, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న సహకారంతో సేవా కార్యక్రమాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతానని వివరించారు. పారిశుధ్య కార్మికులను గౌరవించడం మనందరి బాధ్యత అని, వారి కోసం భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 04)ః వికారాబాద్ ఎన్నపల్లి ఒకటి మరియు రెండు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు, హాజరు నమోదు పుస్తకాలు, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు.కలెక్టర్ పిల్లలతో ముచ్చటించి వారికి అందిస్తున్న ఆహారం నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందిస్తున్న సప్లిమెంటరీ పోషకాహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు .అంగన్వాడీ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, పిల్లల ఆరోగ్యం మరియు శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. మిషన్ బగిరథ పైప్ లైన్ ను పరిశీలించారు. ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అదే గ్రౌండ్ లో ఉన్న ప్రాథమిక పాటశాలను పరిశీలించి విద్యార్థులతో ఇంగ్లిష్ స్టోరి లను చదివించారు. ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ అధికారిణి కృష్ణ వేణి, అంగన్వాడి టిచర్ విజయలక్ష్మి , సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# సజావుగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు

★ **67 వేల మందికి పరీక్ష, 1,156 మంది గైర్హాజరు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(మార్చి 04)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో బుధవారం నిర్వహించిన ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం మ్యాథ్స్, బోటనీ, పొలిటికల్ సైన్స్ పేపర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి కిషన్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్షకు 67,590 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 66,434 మంది పరీక్ష రాశారు. 1,156 మంది గైర్హాజరయ్యారు. జిల్లాలో ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, మొత్తం పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు.

# ఆనందాలతో హోలీ సంబరాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 04): జిహెచ్‌ఎంసి జల్ పల్లి సర్కిల్ పరిధి జల్ పల్లి గ్రామం, మామిడిపల్లి, శ్రీరామ కాలనీ ప్రాంతాలలోని ప్రజలు, నాయకులు, యువకులు హోలీ సంబరాలు ఆనందోత్సవాలతో నిర్వహించుకున్నారు. పెద్ద చిన్న తేడా లేకుండా రంగు రంగులతో ఆట పాటలతో ఉత్సాహంగా హోలీ పండుగను జరుపుకున్నారు. జల్ పల్లి 65వ డివిజన్ పరిధిలోని పారిశుధ్య కార్మికులతో కలిసి మామిడిపల్లి బిజెపి పార్టీ నాయకులు పేరేమోని నరేష్ హోలీ సంబరాలు చేసుకొని, పారిశుద్ధ్య కార్మికులకు, ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# బాలాపూర్ గ్రామ ప్రజల విజ్ఞప్తి..

**- భూ బాధితులకు ఇచ్చిన హామీలు అమలు కావాలి - ఏ ఆర్ సీ ఐ వద్ద అఖిలపక్ష నిరసన**



బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 04): బాలాపూర్ ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలిని యావత్ బాలాపూర్ ప్రజలందరికీ విజ్ఞప్తి... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బాలాపూర్ గ్రామ ప్రజలకు వినమ్ర నమస్కారం. గ్రామ ప్రయోజనాల కోసం, న్యాయబద్ధమైన హక్కుల సాధనకై అఖిలపక్షం ఆధ్వర్యంలో ఏ ఆర్ సీ ఐ ఎదుట భారీ నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

భూ బాధితులకు ఇచ్చిన హామీలు అమలు కావాలిని బాలాపూర్ గ్రామ పరిధిలో దళితులు, బడుగు బలహీన వర్గాలకు చెందిన భూములను సేకరించి ఏ ఆర్ సి ఐ సంస్థను స్థాపించిన సమయంలో, భూ బాధితుల ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం చొప్పున కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారని నాయకులు గుర్తు చేశారు. అయితే, ఆ హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలుకాకపోవడంతో అనేక కుటుంబాలు తీవ్ర ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకోసం సంస్థ ముందు నిరసన కార్యక్రమం గురువారం, (05-03-2026)సమయం: ఉదయం 7:30 గంటలకు ప్రధాన గేటు ఎదుట

ఈ నిరసన శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలిపారు.బాలాపూర్ లో ఉన్న యావత్ అఖిలపక్ష ఐక్యతతో హక్కుల సాధన చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమానికి గ్రామంలోని భూ బాధితులు, గ్రామ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అలాగే అన్ని కుల సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని, ఐక్యతతో ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఐక్యంగా నిలబడితేనే హక్కులు సాధ్యమవుతాయని వారు స్పష్టం చేశారు. గ్రామ గౌరవం.. కుటుంబ భవిష్యత్తు కోసం పోరాటం చేయాలని కోరారు.ఇది కేవలం ఉద్యోగాల అంశం మాత్రమే కాదు; గ్రామ గౌరవం, కుటుంబాల భవిష్యత్తు, సామాజిక న్యాయం కోసం సాగే పోరాటమని నిర్వాహకులు పేర్కొన్నారు. అందరి భాగస్వామ్యంతో ఈ నిరసన కార్యక్రమం విజయవంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్వాహకులు బాలాపూర్ యావత్తు ప్రజలందరికీ ప్రజల విజ్ఞప్తి చేస్తూ ఆహ్వానిస్తున్నారు.

# జిల్లేడు గ్రామానికి 11 లక్షల రూపాయలతో ఐ మాక్స్ లైట్లకు మంజూరీ

**- గ్రామములో షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ కృషితో వీధిదీపాలు. - సర్పంచ్ మౌనిక శశిధర్**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చ్:4): బుధవారం నాడు ఉదయం జిల్లేడు గ్రామములో స్థానిక ఎమ్మెల్యే శంకరన్న ఎచ్ ఎం డీ ఏ నిధులతో చేపట్టిన ఐ మాక్స్ లైట్ల కు 11 లక్ష ల రూపాయ లు మంజూరీ చేయడం జరిగింది అని సర్పంచ్ మౌనిక శశిధర్ తెలిపారు. ఈ రోజు సర్పంచ్ మౌనిక శశిధర్ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు, మసుల సత్యాయ్య, ఇలిటం ఏళ్లేస్వర్, కావలి వెంకటేశ్,



ఇలి టం కిష్టయ్య, చించేటి ప్రభాకర్, దోమ విశ్వనాథ్, దోమ భారత్ కుమార్, పొట్టి శ్రీనివాస్, చించెటి శ్రీనివాస్, వడ్డే ఆంజనేయులు, ఆయా గ్రామాల సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



హోలీ ఉత్సవాల్లో పాల్గొన్న జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్.జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 04):

## మాజీ జడ్పీటీసీ మహంకాళి అనిత లాలయ్యకు డాక్టరేట్

★ అభినందించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చ్0 4): మేడ్చల్ జిల్లా శామీర్ పేట మాజీ జడ్పీటీసీ మహంకాళి అనిత లాలయ్య కి ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డును హోసూర్, తమిళనాడు లో ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అనిత లాలయ్య మాట్లాడుతూ... ప్రజలకు చేసిన ఉత్తమ సేవలను గుర్తించి ఈ అవార్డును సంస్థ నాకు డాక్టరేట్ ప్రధానం చేసింది అన్నారు. రాబోయే కాలంలో కూడా మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ అవార్డును శామీర్ పేట మండల ప్రజలకు అంకితం చేస్తున్నట్లు తెలి పారు. ఈ సందర్భంగా మేడ్చల్ ఎమ్మెల్యే చామ కూర మల్లారెడ్డి తోపాటు రాజకీయ నాయ కులు, మేధావులతో పలువురు అనిత లాలయ్యను అభినందించారు.



# బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పిన మన్నే రాజు

★ వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ కండువా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మార్చి 04): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. సీనియర్ నాయకుడు, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మత్స్య శాఖ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నే రాజు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆధ్వర్యంలో, డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ నివాసంలో బుధవారం ఆయన సమక్షంలో మన్నే రాజుకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా,డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని తెలిపారు. ఆ నమ్మకంతోనే పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. మన్నే రాజు వంటి సీనియర్ నాయకుడు పార్టీలో చేరడం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని అన్నారు. అలాగే మన్నే రాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. ప్రజల సేవ చేయాలనే సంకల్పంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కే.ఎం గౌరీష్, లక్ష్మ రెడ్డి, రషీద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బట్టపాల కృష్ణ, సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, బైరీ ప్రశాంత్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్ రావు, ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికల అభివృద్ధిపై ఎంపీకి వినతి

**మీర్ పేట్‌లో బీజేపీ నేతల మర్యాదపూర్వక భేటీ**





బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 04): మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి భారతీయ జనతా పార్టీ నేతలు మరో కీలక అడుగు వేశారు. మంగళవారం మీర్ పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో, చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని మూడు స్మశాన వాటికలు అత్యంత దయనీయ స్థితిలో ఉన్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మౌలిక వసతుల లేమి కారణంగా అంత్యక్రియల సమయంలో కుటుంబాలు అవస్థలు పడుతున్నాయని వివరించారు.అభివృద్ధికీ అవసరమైన స్మశాన వాటికలు ...సిర్ల హిల్స్ కాలనీ స్మశాన వాటిక లెనిన్ నగర్ స్మశాన వాటిక,జిల్లెలగూడ సాయి నగర్ స్మశాన వాటికలున్నాయి. ఈ స్మశాన వాటికల్లో స్నానపు గదులు, నీటి వసతి, షెడ్లు, విద్యుత్ వంటి కనీస అవసరాలు కూడా లేకపోవడం బాధాకరమని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. మూడు స్మశాన వాటికల సమగ్ర అభివృద్ధికి రూ. 5.60 కోట్లు (ఐదు కోట్ల అరవై లక్షలు) నిధులు అవసరమని పేర్కొంటూ గౌరవ ఎంపీ కి వినతి పత్రం అందజేశారు. ప్రజల గౌరవం, మానవీయ విలువలను కాపాడే దిశగా ఈ నిధులు ఎంతో అవసరమని నేతలు స్పష్టం చేశారు. ఈ వినతిపై ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి నిధుల సమకూర్పుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా అవసరాలకు ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేయడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, ముత్తంగి కరుణానిధి, మాజీ కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి, కీసర కృష్ణారెడ్డి, ఏ. బీమ్ రాజ్, యాదగిరి యాదవ్, బెల్లంకొండ నాగరాజ్, శ్యాంసుందర్, ఆవుల సత్తయ్య, చిల్లంపల్లి రాజశేఖర్, నాగేష్, మల్లికార్జున్, వేణుగోపాల్ రెడ్డి, రంగారెడ్డి, విక్కీ సాగర్, సాధు వేణుగోపాల్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, మల్లేష్, ప్రదీప్, కార్తీక్ సాగర్, మనీష్, ముదిరాజ్ ప్రసాద్ తదితర బీజేపీ రాష్ట్ర, జిల్లా, మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు. ప్రజా హితమే లక్ష్యం ప్రజల అవసరాలను గుర్తించి, మానవీయ కోణంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే తమ లక్ష్యమని బీజేపీ నేతలు ఈ సందర్భంగా తెలిపారు. మీర్ పేట్ కార్పొరేషన్‌లో స్మశాన వాటికల అభివృద్ధి త్వరలోనే కార్యరూపం దాల్చాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కాలనీ సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి




ఆమనగల్లు మేజర్ న్యూస్ (మార్చ్ 04) మున్సిపాలిటీ 12వ వార్డు పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కౌన్సిలర్ జగన్ కోరారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ శంకర్ ను కలిసి వినతి పత్రము అందజేశారు. పలు కాలనీలలో సీసీరోడ్లు, భూగర్భ మురుగు కాలువలు నిర్మించాలని, ఇంటింటికి మిషన్ భగీరథ కలెక్షన్లు, వీధిలైట్లు, పురాతన ఇండ్లు,ఆసరా పించన్లు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు.

# ఘనంగా హోలీ పండగ సంబరాలు



షాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 04) షాబాద్ మండలంలో అన్ని గ్రామాలలో హోలీ పండగ సంబరాలు గ్రామస్తులంతా కలిసి ఘనంగా నిర్వహించారు. భారతదేశంలో అత్యంత ఉత్సాహంగా జరుపుకునే పండుగల్లో ఒకటైన హోలీ ఈ ఏడాది దేశవ్యాప్తంగా ఆనందోత్సాహాలతో ప్రారంభమైంది. రంగుల పండుగగా పేరుగాంచిన హోలీ, చెడుపై మంచి విజయం సాధించిన సంకేతంగా భావిస్తారు. ఈ సంబరాలలో చిన్నారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టా భూమి పేరుతో కోట్ల విలువైన గ్రామ కంఠస్థలం కబ్జా..

▶▶ కొత్త గ్రామపంచాయతీ కట్టేందుకు స్థలం కరువు - పాత గ్రామపంచాయతీ ముందే గ్రామ కంఠంలో అక్రమ నిర్మాణాలు... ▶▶ గ్రామ కంట స్థలాలపై మాజీ సర్పంచ్ కొడుకు బంధువులు దండయాత్ర... ▶▶ గ్రామ కంఠంలో అక్రమ నిర్మాణాలకు అండ ఎంపీవో వెంకటేశ్వర రెడ్డి గ్రామ కార్యదర్శి... ▶▶ చర్యలకు ఆదేశించిన డిపిఓ పట్టించుకోని ఎంపీ ఓ... ▶▶ గ్రామకంఠంలో పంచాయతీ అనుమతి లేకుండా అక్రమ కబ్జా చేసిన వారికి విద్యుత్ కనెక్షన్ ఇచ్చిన ఏ ఈపై చర్యలు తీసుకోవాలి..







మొయినాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 4 ) పట్టా భూమి పేరుతో కోట్ల విలువైన గ్రామ కంట స్థలాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు నిర్మించి మరో అక్రమ కబ్జాకు పాల్పడుతు గ్రామ కంఠస్థలాలపై దండయాత్ర చేస్తున్న మాజీ సర్పంచ్ కొడుకు బంధువుల పై ఓ ప్రత్యేక కథనం వివరాల్లోకి వెళితే మొయినాబాద్ మండల పరిధిలోని అప్పారెడ్డి గూడ గ్రామం కొత్త గ్రామపంచాయతీ గా ఏర్పడి సుమారు 7 సంవత్సరాలు కావస్తుంది గ్రామంలో కొత్తగా గ్రామపంచాయతీ కట్టేందుకు అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది కానీ అప్పటి సర్పంచ్ గ్రామపంచాయతీ కట్టేందుకు స్థలం లేదని నిధులను వెనక్కి పంపించారు కానీ పాత గ్రామపంచాయతీ ముందే మాజీ సర్పంచ్ బంధువులు సుమారు 600 గజాల స్థలం కబ్జా చేసి అందులో షెట్టార్లు నిర్మించి రెంటుకు ఇచ్చారు గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా గ్రామకంఠ స్థలంలో నిర్మించిన నిర్మాణాలకు విద్యుత్ కనెక్షన్ కు పర్మిషన్ ఇవ్వడం విశేషం ఇది గమనించిన గ్రామస్తులు పలుమార్లు మండల అధికారులకు ఫిర్యాదులు చేశారు అయినా ఎంపీ వెంకటేశ్వరరావు పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపించారు నిర్మాణానికి తోడు మరోచోట సుమారు 60 లక్షల విలువ చేసే గ్రామకంఠ స్థలాన్ని మాజీ సర్పంచ్ బంధువులు కబ్జా చేసి ఫ్రీ కాస్ట్ వాల్ నిర్మించారు ఇది గ్రామకంఠ స్థలం ఇక్కడ గ్రామపంచాయతీ కట్టాలి లేదంటే గ్రామ అవసరాలకు వాడుకోవాలి అని గ్రామస్తులు అప్పుడు స్థలం కబ్జా చేసిన వ్యక్తిని నిలదీస్తే మేము సర్పంచ్ ఉన్నప్పుడు మా ఇష్టం వచ్చిన చోట కబ్జా చేస్తాం అడగడానికి మీరెవరు అంటూ మాజీ సర్పంచ్ కొడుకు గ్రామస్తులపై అతని అనుచరులతో కలిసి దౌర్జన్యానికి దిగాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు అప్పుడు మండల అధికారులకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు అయినా అధికారులు పట్టించుకోలేదు ఇప్పుడు గ్రామంలో కొత్త పాలకవర్గం కొలువుతీరిన తర్వాత కూడా పట్టా భూమి పేరుతో మరో స్థలాన్ని కబ్జా చేసేందుకు మాజీ సర్పంచ్ బంధువులు ప్రస్తుత సర్పంచ్ అనుచరులు ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు ఈ విషయమై కలెక్టర్ కార్యాలయంలో డిపిఓ కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు ఈ విషయమై విచారించి బాధ్యులపై చర్యలు తీసుకొని గ్రామకంఠ స్థలాన్ని రక్షించాలని మండల ఎంపీ ఓ వెంకటేశ్వరరావును ఆదేశించారు కానీ ఎంపీవో మాత్రం ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గ్రామంలో పంచాయితీ భవనం నిర్మించేందుకు స్థలం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తుంటే మరోపక్క మాజీ సర్పంచ్ కొడుకు వారి బంధువు అక్రమ కబ్జాలు చేసి గ్రామ కంఠస్థలాలు అమ్ముకొని సొమ్ము సొమ్ము చేసుకొని పంచాయతీ ఖజానాకు గండి కొడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు గ్రామ కంట స్థలాలపై సమగ్ర విచారణ జరిపించి గ్రామ కంఠంలో ఉన్న ఫ్రీ కాస్ట్ వాల్ తొలగించి అక్రమంగా నిర్మించిన షెటర్లను గ్రామపంచాయతీ ఆస్తులుగా పరిగణించాలని గ్రామంలో ఇంత జరుగుతున్న పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి పై సంబంధిత మండల అధికారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.





## క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ-జిల్లా ఇన్‌ఛార్జీ యువజన క్రీడల అధికారి ఏ.ఎన్.కె. గోయల్.....

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో క్రీడా పాఠశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికిగాను నాలుగవ తరగతిలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థిని,విద్యార్థులనుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నటు జిల్లా ఇన్‌ఛార్జీ యువజన,క్రీడల అధికారి ఏ.ఎన్.కె. గోయల్ ఓ ప్రకటనలో తెలిపారు. హాకింపేట,కరీంనగర్,ఆదిలాబాద్‌లలో ఉన్న క్రీడా పాఠశాలలకు మూడు అంచెల్లో ఏంపిక విధానం ఉంటుందన్నారు. మండలస్థాయి ఏంపిక ను మార్చి,13వ తేదినుంచి 17వ తేదివరకు ,మండల స్థాయిలో ఏంపిక అయిన విద్యార్థిని,విద్యార్థులు జిల్లా స్థాయిలో మార్చి,28నుంచి ఏప్రిల్,1వ తేదివరకు ఉంటాయన్నారు. జిల్లా స్థాయిలో ఏంపికైన వారిని రాష్ట్ర స్థాయిలో ఏప్రిల్,27వ తేదినుంచి మే,1వ తేదిరవకు ఏంపిక ప్రక్రియను నిర్వహిస్తారన్నారు. హాకింపేట్‌లో ప్రవేశాలకు బాలురకు 20 సీట్లు, బాలికలకు 20 సీట్లు ,కరీంనగర్‌లో ప్రవేశాలకు బాలురకు 20 సీట్లు, బాలికలకు 20సీట్లు, ఆదిలావాద్‌లో ప్రవేశాలకు బాలురకు 20 సీట్లు,బాలిలకు 20 సీట్లు మొత్తం కల్పి 120 సీట్లకు ఈ ఏంపికను నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలస్థాయిలో పాల్గొనడానికి హైదరాబాద్ జిల్లాకు చెందిన వారై ఉండాలని, వీరికి 30 మీటర్ల ప్రయింగ్ స్టార్స్,6 10 మీటర్ల షటిల్ రన్,స్టాండింగ్ బోర్డ్ జంప్,వెర్టికల్ జంప్,ప్లెక్సిబిలిటీ, మెడిసిన్ బాల్ త్రో,800 మీటర్ల రన్,బరువు,ఎత్తు,వైద్య పరీక్షలను నిర్వహిస్తారన్నారు. వయస్సు,అర్హత 4వ తరగతికి 8-9 సంవత్సరాల వయస్సు ఉండాలని,01.09.2017నుంచి 31.08.2018 మధ్య జన్మించాలని,3వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని,ఈ పరీక్షలో పాల్గొనేవారు తప్పని సరిగ్గా హైదరాబాద్ జిల్లాకు చెందినవారే తగిన అర్హులన్నారు. ఈ పోటీలకు అర్హులైనవారు ఆన్‌లైన రిజిస్ట్రేషన్ ప్రక్రియద్వారా చేపట్టాలని, విద్యార్థిని,విద్యార్థులు తమ మొబైల్ నుంచి తమ వివరాలను తమ వెబ్‌సైడ్‌లో నమోదు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను హాకింపేట్‌లోని తెలంగాణ క్రీడా పాఠశాలలో సమర్పించాలన్నారు.


## ఆనందోత్సాహాలతో...హోలీ సంబరాలు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : నేరేడ్‌మెట్ ఓల్డ్ పీఎస్ సమీపంలోని అశ్విన్ డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకుడు గద్దమీది గిరిగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం రంగుల పండగ (హోలీ) ను ఆనందోత్సాహాల నడుమ ఘనం గా జరుపుకున్నారు. ఈ సెంటర్ నిర్వాహ కులు, వైద్యులు, సిబ్బంది పరస్పరం రంగులు చల్లుకుని హ్యాపీ హోలీ అంటూ కేరింతలు కొడుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకుడు గద్ద మీది గిరిగౌడ్ మాట్లాడుతూ హోలీ పండుగ ఐక్యత, స్నేహానుబంధానికి ప్రతీకగా నిలు స్తుందన్నారు. కుల, మత భేదాలకు అతీతం గా ప్రజలు అందరూ కలిసి పండుగలను జరు పుకుంటేనే వాటికి సార్థకత లభిస్తుందన్నారు. ప్రతి పండుగ ఆనందాన్ని నింపడంతో పాటు మనుషుల మధ్య అనురాగ బంధాలను మరింత బలో పేతం చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్లు శివ గద్దమీది, అశ్విన్ కృష్ణ మనో హర్ గద్దమీది, ఆశిష్ విద్యార్థి గద్దమీది, చైతన్య, అనిల్‌తో పాటు డయాగ్నొస్టిక్ సెంటర్ సిబ్బంది బాను, రీచా, వైద్యులు డాక్టర్ చెంగలి రేఖ, డాక్టర్ రోహన్ వర్మ, డాక్టర్ శ్రీహర్ష తదితరులు పాల్గొని పరస్పరం హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## పీర్జాదిగూడ శ్రీపలని కన్వెన్షన్ హాలులో యోగిత వివాహ వేడుక

### హాజరైన ప్రముఖ బిఆర్ఎస్ పార్టీ నాయకులు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: నాచారం డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తోడికోడలు కూతురు, ( బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ అన్న రమేష్ ఉదయశ్రీ దంపతుల కుమార్తె ) యోగిత వివాహ వేడుక పీర్జాదిగూడలోని శ్రీ పలని కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించబడింది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ శుభకార్యానికి మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఎల్‌బీనగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు బతి సుభాష్ రెడ్డి, జీహెచ్ఎంసీ మాజీ కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరై వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు. ఈ వివాహ వేడుక ఆనందోత్సాహాల మధ్య సంప్రదాయబద్ధంగా, ఆత్మీయ వాతావరణంలో ఘనంగా జరిగింది.

## పల్లవి మోడల్ స్కూల్‌లో 'మినీ మార్వెల్ బేబీస్ డే అవుట్'

### చిన్నారుల కేరింతలతో పులకించిన తిరుమలగిరి



హైదరాబాద్, మేజర్‌న్యూస్:తిరుమలగిరి స్థానిక పల్లవి మోడల్ స్కూల్‌లో చిన్నారుల సందడి నెలకొంది. ప్రీ-ప్రైమరీ నుండి రెండవ తరగతి విద్యార్థుల కోసం పాఠశాల యాజమాన్యం నిర్వహించిన 'మినీ మార్వెల్ బేబీస్ డే అవుట్' కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా, కనువిందుగా సాగింది. కేవలం వినోదానికే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతను చాటుతూ సమీపంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను కూడా ఈ వేడుకకు ఆహ్వానించడం విశేషం.

పాఠశాల ప్రాంగణం మొత్తం ఒక రంగుల లోకాన్ని తలపించింది. చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలు అందరినీ అలరించాయి: మినీ సైన్స్ మ్యాజిక్: సైన్స్‌లోని అద్భుతాలను చిన్న చిన్న ప్రయోగాల ద్వారా చూపిస్తూ పిల్లల్లో జిజ్ఞాసను కలిగించారు. మంత్రముగ్ధులను చేసే ఇంద్రజాల ప్రదర్శనలు, ఉల్లాసభరితమైన జాయ్ రైడ్స్ చిన్నారులను కేరింతలు కొట్టించాయి.క్రీడలు: చిన్నారుల మేధస్సుకు, శారీరక దారుఢ్యానికి పని చెప్పే వినోదాత్మక ఆటలు నిర్వహించారు.

ఈ వేడుకలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చురుగ్గా పాల్గొనడం ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థులతో కలిసి వారు ఆటపాటల్లో పాలుపంచుకోవడం ద్వారా పిల్లల మధ్య స్నేహపూర్వక వాతావరణం, సమైక్యత మరియు సేవాభావం పెంపొందాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

## నగరంలో అంబరాన్ని తాకిన హోళి పండుగ సంబరాలు...



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః చంద్ర గ్రహణం కారణంగా వాయిదా పడ్డ హోళి పండుగ సంబరాలను బుధవారం జంట నగరంలోని పలు వాడ,వాడల్లో,బస్తీల్లో చిన్నారులనుంచి వృద్దుల వరకు హోళి పండుగ సంబరాలను ఎంతో ఆనందోత్సవాలతో,ఉత్సాహంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు గులాళ్లు,విభిన్న రకాల రంగులు చల్లుకోవడం,రంగ నీళ్ళను చల్లుకుని,ఒకరినొకరు హోళి పండుగ శుభకాంక్షలు తెలుపుకున్నారు. ప్రధానంగా జంట నగరంలోని ప్రధాన మార్కెట్లు,రద్దీ ప్రాంతాల్లో,కాలనీల్లో హోళి పండుగ సంబరాలు అంబరాన్ని తాకాయి. ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు.